
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 24 ఏప్రిల్ 2024 పేజీలు 8

## బొల్లారంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

శోభయాత్రలో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

**భక్తిశ్రద్ధలతో భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



వివరాలు 5లో

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



వివరాలు 4లో

## 10 మంది అభ్యర్థుల నామినేషన్లు

రిటర్నింగ్ అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్




వివరాలు 3లో

# నోడల్ అధికారులు...
# బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు జిల్లాలో విధులు కేటాయించబడిన నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, ట్రైనీ కలెక్టర్ మనోజ్ లతో కలిసి నోడల్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 05 –జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో ని శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఎం.సి.ఎం.సి., కంట్రోల్ రూమ్, ఖర్చుల పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులతో పాటు అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుందని, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాధారణ, ఎన్నికల, పోలీస్ పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని, జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి. వి. ప్యాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మే 9వ తేదీ నుండి సెక్టార్ అధికారులకు వాహనాలను కేటాయించడం జరుగుతుందని ఫిట్నెస్ ఉన్న బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.

వివరాలు 2లో

## జిల్లా కేంద్రానికి చేరుకున్న

**జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు**
**గోపాల్ జి తివారి ఐఏఎస్ – అదనపు కలెక్టర్ మాధురి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మంగళవారం జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ తివారి ఐఏఎస్ జిల్లాకు చేరుకున్నారు. ఆయనకు రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి ఐఐటీ హైదరాబాద్ వద్ద పుష్ప గుచ్చము అందించి స్వాగతం పలికారు. వారికీ ఐఐటీ హైదరాబాద్ నందు వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు .జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలనా నిమిత్తం వచ్చిన ఆయన ఎన్నికలు పూర్తి అయ్యేవరకు జిల్లా లో ప్రజలకు, అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్ పి సంజీవ్ రావు , బి సి సంక్షేమ శాఖ అధికారి జగదీష్ ,తహసీల్దార్ విజయలక్ష్మి సంబంధిత అధికారులు వున్నారు

# నోడల్ అధికారులు...

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి




మొదటిపేజీ తరువాయి...

అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫైనల్ అయిన ప్రతి పీఎస్ కు బ్రెయిలీలిపి బాలెట్ పేపరు ఇలెక్షన్ కమిషన్ ఏర్పాటు చేసింది అని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, ఓటర్ స్లిప్పులను పారదర్శకంగా పంపిణీ చేయాలని తెలిపారు. మే 13న జరగనున్న పోలింగ్ రోజున జిల్లాలోని అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్లో సీనియర్ సిటిజన్స్ కు, ఖడిఅ ఓటర్ ల కొరకు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆదేశించారు. మ్యాన్‌పవర్ నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, రాండమైజేషన్, ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించాలని, శిక్షణ నిర్వహణలో భాగంగా ఎన్నికల కార్యకలాపాలలో పాల్గొనే అధికారుల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, వేదికల ఏర్పాట్లు, సామాగ్రి పంపిణీ, రాజకీయ పార్టీల అభ్యర్థులు ఏజెంట్లకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సామాగ్రి నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి ఫారములు, బ్యాలెట్ పత్రాలు, చెరగని ఇంక్, ఇతర ఎన్నికల సామాగ్రి సేకరణ, పంపిణీ చేయాలని, రవాణా నిర్వహణలో భాగంగా ఎన్నికలలో ఉపయోగించవలసిన అన్ని రకాల రవాణా అవసరాలు, లభ్యత, కొరత ఏర్పడినప్పుడు ఇతర జిల్లాల నుండి సర్దుబాటు, జిల్లాలో కేటాయింపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వీప్‌లో భాగంగా ప్రణాళికను ఖరారు చేసే బాధ్యత, సర్వే, ఓటర్ల నమోదును పెంచే మార్గాలను రూపొందించడం ఎన్నికల ముందు, తరువాత స్వీప్ డాక్యుమెంట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, జిల్లా రక్షణ ప్రణాళికలో భాగంగా రోజు వారిగా రక్షణ చర్యల నివేదిక, బలగాల కేటాయింపు, శిక్షణ, బస, రవాణా, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల అంచనా, రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు విధులు కేటాయించబడిన సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించబడిన ప్రత్యేక బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలోని షాడో ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీలలో మంజూరైన పనులకు ప్రతిపాదనలు ప్రతి పాదనలు పంపాలని అన్నారు. అవసరం లేని పనులకు ప్రతిపాదనలు పంపొద్దు అని తెలిపారు స్కూల్ వేసవికాలం సెలవులు పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

## నల్లూరులో వ్యక్తి అదృశ్యం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం నల్లూరు గ్రామానికి చెందిన నక్కిర్తి ఈశ్వరయ్య (55), ఈ నెల 21వ తేదీన ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని కుమారుడు బ్రహ్మం చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. మంగళవారం ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. జిన్నారం ఎస్సై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరైనా చూసిన యెడల 8712656750, 8712656730 నంబర్లలో సమాచారం అందించాలని కోరారు.



## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ :నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ కృష్ణాపూర్ గ్రామంలో మంగళవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని నిర్వహించి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి అయిన గాలి అనిల్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని గ్రామస్తులను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ వచ్చిన నుండి కరువు కరెంట్ కష్టాలు వచ్చాయని ప్రతి నెల వచ్చే పెన్షన్ కూడా నెల నెల ఇవ్వట్లేరు అని రైతుభంధు కూడా అందరికీ ఇవ్వలేరు అని





వారు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలి అంటే వారికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి వారు చెప్పిన అబద్ధానికి గుణపాఠం చెప్పాలని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గారు గెలిస్తే ఒక ప్రశ్నించే గొంతుకగా ప్రజల కోసం పనిచేస్తారని తెలియజేశారు. స్థానిక ప్రజలు కూడా తమ గోడు చెప్పుకుంటూ దేవుడిలాంటి కేసిఆర్ పాలన లేకపోవడం ఊహించలేక పోతున్నామని వాపోయారు ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి నరసింహారెడ్డి జిల్లా కో ఆప్షన్ అలి ఎంపీటీసీ అంజయ్య సాగర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి పండరి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ కాజా మియా భూపాల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు అపన్న హస్తమే... అఫ్జల్ మెహాందిదీ..!

### కుటుంబ సభ్యుల సేవలకు అభినందనీయం
### మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్



జహిరాబాద్, మేజర్ న్యూస్ : జహిరాబాద్ లో అఫ్జల్ మెహంది కుటుంబ సభ్యులు ప్రతి నెలా తన సోంత నిధులతో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు చేయుతనిస్తూ తనకు తోచిన సహాయంతో పేన్షన్ అందిస్తున్న తీరును డాక్టర్ ఏ చంద్రశేఖర్ కోనియడారు. జహిరాబాద్ పట్టణంలో మంగళవారం పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ ఎ. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహీళలు, వికలాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నీరుపేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని, అర్హూలందరికి ప్రభుత్వం తరఫున పెన్షన్ ఇప్పించెందుకు కృషి చెస్తానని హామిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కర్ హస్తం గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మక్సూద్, హర్షద్ అలీ, ఖాజా మియ, మహ్మద్ ఖదిర్, ముర్జల్, రాజు, మహ్మద్ అయుబ్, హజీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి

నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పూజ్యశ్రీ కరణ్ మహారాజ్ కరకములచే ఆవిష్కరించబడిది ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ వారికి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోహన్ రెడ్డి యువత శ్రీకాంత్ ఆకాష్ చంద్రశేఖర్ బాబురావు నారాయణ జైపాల్ హిందూ బంధువులు శివాజీ సేన తిమ్మాపూర్ గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సురేష్ కుమార్ శెట్కర్ నామినేషన్ విజయవంతం చేయాలి

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ నామినేషన్ విజయవంతం చేయాలి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు జి అంజయ్య మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏసయ్య మంగళవారం నాడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ రాయికోడ్ మండలం కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు జి అంజయ్య మరియు మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చర్చించారు బుధవారం నాడు సంగారెడ్డిలో నామినేషన్ కార్యక్రమానికి మండల నాయకులు ఎంపీపీలు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పాల్గొని ఈ యొక్క నామినేషన్ లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు అంతేకాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయిన సురేష్ కుమార్ శెట్కర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు జి అంజయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య సతీష్ కులకర్ణి డాక్టర్ వెంకటేశం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## పరిశోధన కోసం అమెరికాకు గీతం ప్రొఫెసర్ డా. కటారి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; అమెరికా (న్యూయార్క్) లోని సిజైన్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్లో ఓ నెలన్నర రోజుల పాటు పరిశోధనలు చేపట్టేందుకు గాను హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ అఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్న డాక్టర్ నరేష్ కుమార్ కటారి వెళ్లారు. ఈనెల 15 నుంచి మే 30వ తేదీ వరకు, 46 రోజుల పాటు ఆయన న్యూయార్క్ పరిశోధనలు చేపట్టనున్నట్టు స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రాజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.గీతం, సిజైన్ ఫార్మాస్యూటికల్స్ మధ్య విద్యా- పరిశ్రమ సహకారాన్ని అభివృద్ధి చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. తన సందర్శన సమయంలో డాక్టర్ కటారి 1- ఆప్టిమల్ మిక్చర్ డిజైన్ ఎల్సీ అండ్ ఎంఎస్ని ఉపయోగించి ట్రేస్-లెవల్ మ్యూటాజెన్స్, ఎస్డీఎస్ఆర్ఎతో కూడిన కోహోర్ట్ యొక్క సంశ్లేషణ, పరిమాణాన్ని అములు. చేయడంపై దృష్టిసారిస్తారన్నారు. అంతేగాక, ఎల్సి / ఎలిసీ-ఎంఎస్ పద్ధతులు, ఓబీడీ ప్రోటోకాల్ ను ఉపయోగించి, పూర్తయిన మోతాదు రూపాల్లో క్షీణత మలినాలను, ప్రక్రియ సంబంధిత మలినాలను, విషపూరిత మలినాలను, జెనోటాక్సిక్ మలినాలను గుర్తించడానికి క్షీణత మెకానిజం మార్గాన్ని గుర్తించడం, అన్వేషించడం చేస్తారని వివరించారు.పరిశోధనల కోసం డాక్టర్ కటారి అమెరికాకు మరోమారు వెళ్లడంపై గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రి సి. దామోదర రాజనరసింహను మర్యాద పూర్వకంగా కలిసిన పులి మామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ గ్రామానికి చెందిన బాబుమియా కుమారుడు అబ్దుల్ బారి కుటుంబసభ్యులు ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియ జేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ. తదనాతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పీఎంఆర్ డెవలపర్స్ అధినేత పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల అధ్యక్షులు, మండల నాయకులు పిల్లోడి సతీష్, మునిపల్లి మండల మాజీ ఎంపీపి రామ్ రెడ్డి పటేల్, బి. పాండు ఎంపీటీసీ, పెద్ద చెల్మెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యు.ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బి. రాజు, మునిపల్లి మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఇస్మాయిల్, కంకోల్ మాజీ సర్పంచ్ షఫియుద్దీన్ పటేల్, వాహెబ్ పటేల్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు వకీల్ సాబ్ అంజయ్య, వెంకట్, నల్ల సాయి కిరణ్, గుజ్జరి వెంకన్న బాబు, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జహీరాబాద్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- మండలానికి చెందిన మాజీ సర్పంచ్ , వార్డ్ మెంబర్లు,100 మంది యువకులు ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక.**



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని జయరాబాద్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. పెద్ద శంకరంపేట లో టెంకటి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్, మక్త లక్ష్మా పూర్ మాజీ వార్డ్ మెంబర్ సురేష్, మల్కాపూర్ నాయకులు దాసరి నారాయణ ఆధ్వర్యంలో వెంకటేశం, సాయిలు, దానం పల్లి గ్రామానికి చెందిన రమేష్ ఆధ్వర్యంలో పలువురు యువకులు బిజెపిలో చేరగా ఎంపీ బీబీ పాటిల్ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. దేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సేవలను వివరించి గ్రామాలలో బిజెపి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్, మాజీ సర్పంచులు సూర్యప్రకాష్, అశోక్ ,సుభాష్, గంగారం, నాయకులు అనిల్, కృష్ణ, సుభాష్, గంగారెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులున్నారు

## ఈ రోజు 10 మంది అభ్యర్థుల నామినేషన్లు

**రిటర్నింగ్ అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్**










మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల 2024 నామినేషన్ ల పక్రియలో భాగం గా మంగళవారం 10 మంది అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేశారు. 1.తుపాకుల మురళీకాంత్(రెండవ సెట్ )(తెలంగాణ రాజ్య సమితి 2.సారా యాదగిరి (రెండవ సెట్ ) (ప్రజా వెలుగు పార్టీ )3. కె.బంగారయ్య ( ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ) (ఇండిపెండెంట్) 4. కె.సత్యనారాయణ గౌడ్( రెండవ సెట్) ఇండిపెండెంట్ 5. చిక్కుపల్లి నవీన్( మూడవ సెట్) (ఇండిపెండెంట్) 6.మైసన్గారి సునీల్ (రెండవ సెట్)(ఇండియా ప్రజా బందు పార్టీ)7.దొడ్ల వెంకటేశం( 3,4 సెట్లు)(తెలంగాణ ప్రజా శక్తి పార్టీ) 8.మాధవనేని రఘునందన్ రావు (రెండవ సెట్ ) బిజెపి. 9.మాడి శ్రీనివాస్ రెడ్డి( 1,2 సెట్లు) 10. కొల్కూరి ప్రతాప్ (రెండవ సెట్) (ఇండిపెండెంట్) పై అభ్యర్థులు నామినేషన్ వేశారని రిటర్నింగ్ అధికారికి కలెక్టర్ తెలిపారు.

## పేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు అయా గ్రామాల్లో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు... పేటలోని రామాలయం నుండి యువకులు పట్టణ పురవీధుల గుండా జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం తిరుమలాపురం హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ . ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్. ఆలయ కమిటీ బాధ్యులు.. బాధ్యులు మురళి పంతులు.. కందుకూరి రవీందర్.. రాగం సిద్దేశ్వర్ రాజశేఖర్ రెడ్డి .. మల్లేశం.. శివశంకర్.. సీతారామారావు దేశ్పాండే.. సంతోష్ కుమార్ .. శైలేష్.. అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

**-డి.అంజయ్య, మండల విద్యాధికారి**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలో 73 పాఠశాలలో ఈరోజు మంగళవారం నాడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ప్రగతిని తెలపడం జరిగింది. వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను మండల విద్యాధికారి డి.అంజయ్య తెలుపడం జరిగింది. అన్ని పాఠశాలలు ఆన్ లైన్ ప్రగతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలకు ఈరోజు ఈ విద్యా సంవత్సరం చివరి రోజు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయన్నారు. పాఠశాలు తిరిగి 12 జూన్ 2024న ప్రారంభం అవుతాయన్నారు. 73 ప్రభుత్వ పాఠశాలలో 8270 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేయడం జరిగింది. 30 ప్రైవేట్ పాఠశాలలో 6,990 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎంపీ క్యామ మల్లేష్ గెలుపు ఖాయం



మద్దూర్/మేజర్ న్యూస్ : భువనగిరి ఎంపీగా బి ఆర్ ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ భారీ మెజార్టీతో విజయం సాధించనున్నట్లు బి అర్ ఎస్ మద్దూర్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పదేళ్ల మోడీ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బి అర్ ఎస్ అధినేత కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని తెలంగాణ ప్రజల కోసం పనిచేసే బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈనెల 25న భువనగిరిలో జరిగే మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

# సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సలాక్ పూర్, మర్మాముల గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంటుకు పంపాలని అన్నారు. మతోన్మాద అవకాశవాద రాజకీయవాదులను ఓడించాలని ప్రజలను కోరారు. మతం పేరుతో రాజకీయ లబ్ధి బిజెపి పొందాలనుకుంటుందని మనిషి మనగడకు శ్రమ మూలమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతూ బిజెపిని గద్దె దించాలన్నారు. సిపిఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి జహంగీర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, మండల కమిటీ సభ్యులు ఎండి షఫీక్ నాయకులు కూడా బాల్ రెడ్డి, దయ్యాల కనకయ్య, మల్లయ్య, శంకర్, రాజయ్య, బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ విజయోత్సవం

## చాలీసా పారాయణంతో మారుమోగిన ఆలయాలు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: హనుమాన్ విజయోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది జిల్లాలోని ప్రముఖ ఆలయాల వద్ద ఉదయం నుండే ప్రత్యేక పూజలు చందన తిలకాలు అలంకరణలతో ఘనంగా నిర్వహించారు మంగళవారం చైత్ర పౌర్ణమి పురస్కరించుకొని హనుమాన్ విజయోత్సవాన్ని మెదక్ జిల్లాలో ఘనంగా చేపట్టారు జిల్లాలోని ప్రముఖ హనుమాన్ ఆలయాల వద్ద ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు కొనసాగాయి చందన తిలకాలు ప్రత్యేక అలంకరణలతో అంజనేయస్వామిని భక్తులు కొనియాడారు మెదక్ పట్టణంలోని పాంచముఖ ఆంజనేయ ఆలయం వద్ద ఆలయ వంశాను గత ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి నేతృత్వంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టారు పాంచముఖ అంజనేయస్వామి వారికి అభిషేకం 108 లీటర్ల ఆవుపాలతో నిర్వహించారు స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేకమైన ఆభరణాలతో అలంకరణను చేపట్టి గోత్రనామరిచనలు నిర్వహించారు అనంతరం ఆలయ పరిసరంలో ఆంజనేయస్వామి మాలాదారులు భక్తులు హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా పట్టణంలోని కట్టకింది హనుమాన్ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చందన తిలకం చేపట్టారు స్థానిక చమన్ పొద్దగల హనుమాన్ ఆలయం కుమ్మరిగడ్డ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో కొత్త చంద్రమోహన్ హౌస్ల శంకర్ దయాచారి యాజం రాజ్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రాజా అశోక్ మంగ నాగభూషణం గౌడ్ ప్రముఖ వ్యాపారి గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత




పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్ : క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ప్రాజెక్ట్ హెడ్ మేఘన, మేనేజర్ ఖాజా మైనొద్దిన్లు అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్యూబ్లాట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని మౌళిక వసతులు కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా ఇలాంటి మరికొన్ని సంస్థలు ముందుకు రావాలన్నారు. విద్యతోనే సమాజంలో

ప్రతి ఒక్కరికీ ఉజ్వల భవిషత్తు ఉంటుందన్నారు. విద్య వికాసాన్ని అందజేస్తుందని మనం ఎంత సంపాదించినా ఎవ్వరో ఒకరు దోచుకుంటారని కానీ విద్యను మాత్రం ఎవ్వరూ దోచుకోరని వివరించారు. అన్ని దానాల కన్న విద్యాదానం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో శివకుమార్ తదితరులున్నారు.

# కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోల్లులో ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళ వారం రోజున దుబ్బాక మార్కెట్ యార్డు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు... రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా తగు మౌలిక సదుపాయాలు కల్పించాలని కొనుగొలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వారిని ఆరా తీశారు .అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నందు ఉన్న తాలు శుభ్రపరిచే యంత్రాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పలిన్ కవర్లు కప్పి ఉంచాలని సూచించారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో, అకాల వర్షానికి వర్షపు నీరు నిలవకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ సెక్రటరీని ఆదేశించారు.జిల్లాలో అన్ని 418 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి, ఇప్పటివరకు 21,279 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4536 రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై కార్పొరేషన్ హరిష్, తహశీల్దార్ దుబ్బాక మరియు పీ ఏ సి ఎస్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ సభకు ఏర్పాట్ల పరిశీలన



పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్: ఈ నెల 26న పెద్దశంకరంపేటలో నిర్వహించే సీఎం రేవంత్రెడ్డి ఎన్నికల ప్రచార సభకు సభాస్థలి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు కలిసి పరిశీలించారు. 26న శుక్రవారం సాయంత్రం నిర్వహించే సభకు, హెలిప్యాడ్కు స్థలం పరిశీలించి సభ విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేపట్టాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సభకు అన్ని గ్రామాల నుంచి ప్రజలను పెద్దఎత్తున తరలించాలని, సభ విజయవంతం జరిగేలా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. సభ సాయంత్రం వేళలో నిర్వహించనున్నందున విద్యుత్తు సమస్య లేకుండా చర్యలు తీసుకునేలా తీసుకోవాలన్నారు. వారి వెంట ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు నగేష్ శెట్కార్, పీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాయిని మధు, సురేందర్ రెడ్డి ఆర్.ఎన్.సంతోష్ రాజేందర్ గౌడ్ సత్యనారాయణ, దేవేందర్, పెరుమాళ్ గౌడ్, గంగారెడ్డి, విఠల్రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి కెవిఆర్ విరాళం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణం కుశాల్ నగర్ లోని కార్యసిద్ధి బాలాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి వి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కార్యసిద్ధి బాల అంజనేయఆంజనేయ ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులకు 1,00,116/- (ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలు) అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు కె వి ఆర్ ను ఘనంగా సన్మానించారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అక్బర్ పేట/ భూనీపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోతె గ్రామంలోనీ. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రోజున హనుమాన్ జయంతి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప ఆలయాలైన శ్రీ అభయాంజనేయస్వామి,జ్ఞాన సరస్వతిదేవి,సంతాన నాగ దేవత ఆలయాల్లో హనుమాన్ జయంతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అలాగే హనుమాన్ యజ్ఞంను ఆలయ ధర్మకర్త భాస్కర్ పంతుల అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,నర్సింహారెడ్డి, మాట్లాడుతూ హనుమాన్ జయంతి పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించామని గ్రామంలోని అడపడుచులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి మంగళహారతులతో తరలిరావడం జరిగిందని అన్నారు . ఆంజనేయస్వామికి మహాభిషేకం,తరువాత మహారుద్రాభిషేకం,జ్ఞాన సరస్వతి దేవికి కుంకుమార్చన,శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగిందని అధికసంఖ్యలో దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిధ రాష్టాల నుంచి,జిల్లాల నుండి గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చిమొక్కులు తీర్చుకున్నారని అన్నారు.ఈ సందర్భంగా భక్తులందరికీ ఆయురారోగ్యాలను అష్టైశ్వర్యాలను వారికి వారి కుటుంబానికి భగవంతుడు అన్ని విధాల ప్రసాదించాలని కోరారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించగా అలయకమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ పంతులు, మహాదేవ్,గ్రామ,ఆలయ కమిటీసభ్యులు నాగభూషణం, కృష్ణమూర్తి,గడ్డం స్వామి,లిఖిత్,భిక్షపతి, అంజయ్య, నర్సింహారెడ్డి, నిమ్మ సాయిలు, ఎల్లారెడ్డి,ముత్తయ్య,పార్శారములు, సాయిలు, తదితరులు అలాగే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా

## కార్యదర్శిగా డి. స్రవంతి రెడ్డి నియామకం



బొల్లారం మున్సిపల్ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి.స్రవంతి రెడ్డిని సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు,హైదరాబాద్ మహిళా మోర్చా పార్లమెంట్ కన్వీనర్, మెదక్ మహిళా మోర్చా ఇంచార్జి దశరథ లక్ష్మి, సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి ఆనంద్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా డి.స్రవంతి రెడ్డిని ఎన్నుకున్నట్టు నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్న తరువాత డి.స్రవంతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ నా పై నమ్మకముంచి పార్టీ భాద్యతలు అప్పగించినందుకు జిల్లా ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తన పదవికి శక్తివంచన లేకుండా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతనని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

## పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొల్లారం ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నాయకులు, యువకులు హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, హనుమాన్ ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి దేవతల గుట్ట రామాలయం వరకు భారీ ఎత్తున కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మున్సిపల్ వీధులన్నీ మార్మోగిపోయాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... రామబంటు హనుమాన్ లోక రక్షకుడని అన్నారు. హనుమాన్ నామమే ధైర్య సాహసాలకు మారుపేరని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పెద్దలు బాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణ రెడ్డి , యాది రెడ్డి , లక్ష్మా రెడ్డి , ఆనంద్ రెడ్డి , అనంత్ రెడ్డి , రాజ్ శేఖర్ రెడ్డి , తిరుపతి రెడ్డి , కిరణ్ రెడ్డి, మల్లారెడ్డి , లోకేష్ రెడ్డి , పాండురంగా రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , ఉదయ్ , శ్రీకాంత్ యాదవ్,సాయికిరణ్ రెడ్డి, పద్మ , స్థానిక నాయకులు, యువకులు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో చేర్యాల సిఐ ఎల్ శ్రీను. ఎస్సై దామోదర్, పోలీస్ సిబ్బందితో కలిసి జిల్లా సిపి ఆదేశాల మేరకు మంగళవారం సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తనిఖీల్లో భాగంగా ఎల్లుపల్లి గ్రామానికి చెందిన పొద్దుటూరి వెంకటేష్ అనే వ్యక్తి కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా 62వేల50 రూపాయలు ఉండగా వాటిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. లోక్సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన ఆధార పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దామోదర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

## శోభయాత్రలో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి

### భక్తిశ్రద్ధలతో భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొల్లారం ఉత్సవ కమిటీ వారి అధ్వర్యంలో నాయకులు, యువకులు, భక్తులు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి దేవతల గుట్ట గాంధీనగర్ రామాలయం వరకు భారీ ఎత్తున కాషాయ జెండాలతో జైశ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున భక్తులు ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో మున్సిపల్ వీధులన్నీ మార్మోగిపోయాయి. ఈ సందర్భంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ... రామబంటు హనుమాన్ లోక రక్షకుడని అన్నారు. హనుమాన్ నామమే ధైర్య సాహసాలకు మారుపేరని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పెద్దలు కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , కృష్ణ రెడ్డి , యాది రెడ్డి , లక్ష్మా రెడ్డి ,కె జె ఆర్ ఆనంద్ రెడ్డి, అనంత్ రెడ్డి , రాజ్ శేఖర్ రెడ్డి , తిరుపతి రెడ్డి , కిరణ్ రెడ్డి , మల్లారెడ్డి , లోకేష్ రెడ్డి , పాండురంగా రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి , ఉదయ్ , శ్రీకాంత్ యాదవ్ , పద్మ , స్థానిక నాయకులు, యువకులు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, హనుమాన్ భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బైరాన్ పల్లి లో రెండో రోజు వైభవంగా దుర్గామాత ప్రతిష్టాపనోత్సవాలు



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో రెండవ రోజు మంగళవారం దుర్గామాత ప్రతిష్టాపనోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. అర్చకులు పార్నంది ఆంజనేయ శర్మ వైదిక నిర్వహణలో రెండవ రోజు గణపతి పూజ, ఆవాహిత మండప దేవత పూజ, మాతృక సర్వతోభద్ర యోగిని వాస్తు క్షేత్రపాలక నవగ్రహ మంటప దేవత హవనములు, మూలమంత్ర హవనములు, ప్రసాద సంస్కారం, గర్త సంస్కారం, ఆదివాసాంగ పూజ, స్థాపిత దేవత పూజ, మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోపకంగా జరిపించారు. అనంతరం గ్రామ ప్రజలు బెక్కల్ పోచమ్మ తల్లి, గడి మైసమ్మ తల్లి, బొడ్రాయి అమ్మవారికి, సామూహిక బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తీగుళ్ల రామ్మూర్తి శర్మ, రవీందర్ శర్మ ప్రశాంత్ శర్మ ఎంపిటిసి నందన బోయిన నరసింహులు తాజా మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి.. విరాళం అందించి..!

అల్లాదుర్గం,మేజర్న్యూస్: రాంపూర్ గ్రామ శివారులు పున:నిర్మించిన శ్రీపెద్దమ్మ తల్లి ఆలయాన్ని దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ మంగళవారం సందర్శించారు. ఆయనకు ఆలయ కమిటీ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయిచింది. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి కోసం రూ.25 వేల విరాళాన్ని అందించారు. అమ్మవారి చల్లని చూపుతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొండ లక్ష్మయ్య, బారాస మండల అధ్యక్షుడు నర్సింలు, ఎంపీటీసీ దశరథ్, అల్లాదుర్గం తాజా మాజీ అంజి యాదవ్, రామ గౌడ్, బలరాం రెడ్డి, పవన్, మోహన్ రాథోడ్, సూర్య కుమార్, వడ్ల రమేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగ జరిగిన హోమియో వైద్య పితామహుని 269వ జన్మదిన వేడుకలు

## హెచ్ఎపటీ అధ్వర్యంలో నిర్వహణ



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ సామ్యూల్ హనిమన్ 269వ జన్మదిన వేడుకలు మరియు ఎన్ రామయ్య స్మారక ఉపన్యాసం హిమాయత్ నగర్ లోని హె చ్ ఎ ఎ ఎ టి భవనంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్ ఎం ఏ టీ) ఆధ్వర్యంలో జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలకు ప్రత్యేక అతిధులుగా హోమియోపతి తెలంగాణ ఆయుష్ అదనవు సంచాలకులు డాక్టర్ జె ఎస్ పి ఎస్, ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ లింగరాజులు పాల్గొన్నారు. హెచ్ఎంఏ టీ అధ్యక్షులు డాక్టర్ కే గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి దుర్గాప్రసాద్ రావు, ఇతర అతిథులతో కలిసి వారు హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమూన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో హోమియో ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తెలంగాణ ప్రాంత హోమియో వైద్య కళాశాలల సీనియర్ విద్యార్థులకు సైంటిఫిక్ సెషన్స్, పోస్టర్ ప్రజెంటేషన్ మరియు క్విజ్ పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ఏటి అధ్యక్షులు డాక్టర్ కే గోపాలకృష్ణ అతిథులను ,డాక్టర్లను, విద్యార్థులను ఆహ్వానిస్తూ స్వాగతపన్యాసం చేశారు. ప్రధాన



కార్యదర్శి డాక్టర్ జి దుర్గా ప్రసాద్ రావు ప్రతిఏటా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత హోమియో వైద్య సర్వీసులు ,ఇతర కార్యక్ర మాల గురించి వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ వేడుకలలో డాక్టర్ శామ్యూల్ హనీమూన్, హోమియోపతి వైద్య పితామహుడిగా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణలోని అన్ని ప్రముఖ కళాశాలలో నుంచి పాల్గొన్న విద్యార్థులతో హెచ్ఎమ్ఏటి భవనం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద సందడి నెలకొన్నది. అతిథులు , సీనియర్ డాక్టర్లు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఎంతో శ్రమకోర్చి అసోసియేషన్ వారు ఘనంగా ఏర్పాటు చేసిన హోమియో ఫెస్ట్ కన్నుల పండగగా జరగటం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. తెలంగాణలో హోమియో వైద్య పురోగతికి హెచ్ఎంఏటి చేస్తున్న సేవలు వెలకట్టలేని కొనియాడారు. హోమియో వైద్యాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులకు హెచ్ఎంఏటి దిక్సూచిలా పనిచేస్తుందని అన్నారు. ఈ హోమియో ఫెస్ట్ కార్యక్రమానికి డాక్టర్ స్వాతి సమన్వయకర్తగా వ్యవహరించగా, డాక్టర్ చాముండేశ్వరి, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ హర్షిత, డాక్టర్ గౌతమ్ లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు స్పాన్సర్ గా డాక్టర్ రఘురాం, కార్యక్రమ కన్వీనర్లుగా డాక్టర్ వేణుగోపాల్ గౌరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామిరెడ్డి, జిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దోలే, ఎంఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హంస కళాశాల చైర్మన్ డాక్టర్ ఏ ఉమేష్, గురునానక్ కళాశాల ప్రిన్సిపాల్ బి వై రేణుక,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెన్నై ట్రేడ్ సెంటర్‌లో 3 బి2బీ మెగా ఎక్స్‌పోస్‌కు మిడ్డాస్ టచ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎగ్జిబిషన్లు, ఈవెంట్లు, డిజిటల్ మార్కెటింగ్ని నిర్వహించడంలో నిపుణుడైన మిడాస్ టచ్ ఈవెంట్స్ మే 2న చెన్నైలోని నందంబాక్కమ్లోని చెన్నై ట్రేడ్ సెంటర్, హాల్-1లో వార్మాట్, టాప్యాక్, ఆటోరోబోట్ అనే 3 బి2బి మెగా ఎక్స్పోస్ 3వ ఎడిషన్ను నిర్వహిస్తోంది. , 3, 4, 2024, మెటీరియల్ హ్యాండ్లింగ్, వేర్హౌసింగ్, లాజిస్టిక్స్, స్టోరేజ్, ప్యాకేజింగ్, ఆటోమేషన్, రోబోటిక్స్కి సంబంధించిన రంగాలలో దక్షిణాది పరిశ్రమల నైపుణ్యాన్ని ప్రదర్శించడం కోసం నిర్వహిస్తున్నారు. ఫుట్ఫాల్, వ్యాపార ఆదాయం వివేకానందన్, డి - మిడాస్ టచ్ ఈవెంట్స్ డైరెక్టర్, మూడు ఎక్స్పోస్ల 3వ ఎడిషన్లో దాదాపు 10,000 మంది ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని, ఈసారి దాదాపు 50 కోట్ల బిజినెస్ జరగనుంది. ఎగ్జిబిషన్ గురించి: వేర్హౌసింగ్, మెటీరియల్ హ్యాండ్లింగ్, టోటల్ ప్యాకేజింగ్ ఎక్స్పో, ఆటోమేషన్, రోబోటిక్స్) పేరుతో ఉన్న ఎగ్జిబిషన్లు 150కి పైగా కంపెనీలను ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నాయి, ఇవి వ్యాపార నెట్వర్కింగ్ను నిర్మించడానికి ఉత్తమ ఆధారాలు వనరులను కలిగి ఉన్నాయి. ఎవరు హాజరు కావచ్చు: ఆటోమోటివ్ ఇండస్ట్రీ, ఆయిల్ గ్యాస్ ఇండస్ట్రీ, టెక్స్టైల్ ఇండస్ట్రీ, పవర్ ఇండస్ట్రీ, పవర్ ఎనర్జీ, ఐరన్ స్టీల్, మెటల్ ఇండస్ట్రీస్, ఫార్మాస్యూటికల్స్, మెషిన్ టూల్ తయారీదారులు, ఫుడ్ ప్రాసెసింగ్, కెమికల్స్, పెట్రోకెమికల్స్, పెట్రోకెమికల్స్ వంటి వారికి ఎక్స్పోస్ తెరవబడుతుంది , రంగులు, విండ్ ఎనర్జీ, థర్మల్ ఎనర్జీ, న్యూక్లియర్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ, ట్రేడర్స్, మెషిన్ ఇండస్ట్రీ, కాలిబ్రేషన్, టెస్టింగ్ ఎక్విప్మెంట్ ప్రొవైడర్స్, స్టోరేజ్, ప్యాకింగ్ సొల్యూషన్ ప్రొవైడర్స్, గవర్నమెంట్ ఏజెన్సీస్, మెటీరియల్ హ్యాండ్లింగ్, ఆటోమొబైల్, ఆర్కిటెక్ట్స్, బిల్డర్స్ కన్సల్టెంట్స్, .... , ఫ్రైట్ ఫార్వార్డర్లు, కార్గో కంటైనర్ కంపెనీలు, రిటైల్ కన్స్యూమర్ ప్యాక్డ్ గూడ్స్ (), షిప్పింగ్, పోర్టు, రైల్వేలు, టెర్మినల్స్ ఎయిర్లైన్స్, సప్లై చైన్ సొల్యూషన్ ప్రొవైడర్లు పాల్గొనవచ్చు. పాల్గొనే కంపెనీలు: వేర్హౌసింగ్, మెటీరియల్ హ్యాండ్లింగ్, స్టోరేజ్, ప్యాకేజింగ్, ఆటోమేషన్ రోబోటిక్సు ప్రాతినిధ్యం వహిస్తున్న కంపెనీలు ఉన్నాయి. మీ జ్ఞానాన్ని, పరిశ్రమ నిపుణులతో నెట్వర్కు విస్తరించుకోవడానికి మరియు మీ వ్యాపార కార్యకలాపాలను మార్చగల గేమ్-చేంజింగ్ సొల్యూషన్లను అన్వేషించడానికి ఈ అసాధారణ అవకాశాన్ని కోల్పోకండి.

# భారతీయ మార్కెట్‌లోకి లంక ఎస్ఎస్ఎల్ సుపీరియర్ జీఐ వైర్ ప్రొడక్ట్స్




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జీఐ వైర్ ఇండస్ట్రీ దిగ్గజం, శ్రీలంకకు చెందిన ప్రముఖ కంపెనీ లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్ ఎల్.ఎస్.ఎస్.ఎల్.. భారతీయ మార్కెట్ లో రెండు ప్రత్యేకమైన గాల్వనైజ్డ్ స్టీల్ వైర్లను లాంఛ్ చేసింది. లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పౌల్ట్రీ 300, లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రీమియం 100 పేర్లతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. పౌల్ట్రీ రంగంలో వినియోగించేందుకు ఈ హైక్వాలిటీ ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగప డతాయి. ఇండియన్ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఎల్.ఎస్.ఎస్. ఎల్ ఈ ప్రొడక్ట్స్ ను రూపొందించింది. హైదరాబాద్ లోని రాడిసన్ హైటెక్ సిటీ హోటల్ లో ఈ కార్యక్రమం జరిగింది.వీటితోపాటుగా లంక ఎస్.ఎస్.ఎల్ తన తొలి ఓవర్సీస్ ఆఫీస్ ను హైదరాబాద్ లో ప్రారంభించింది. గచ్చిబౌలిలో దీన్ని ఏర్పాటు చేశారు. ఈబీ క్రిసీ గ్రూప్ ఛైర్మన్ ఎస్.డి.ఆర్ అరుద్ ప్రగాసం ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ఈబీ క్రిసీ గ్రూప్ ఛైర్మన్ ఎస్.డి.ఆర్ అరుద్ ప్రగాసం మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ లో మరింతగా విస్తరించడం ఎంతో ముఖ్యమని చెప్పారు.లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్ అనేది ఒకప్పుడు టాటా స్టీల్ కంపెనీలో ఒక భాగం. 2015లో దాన్ని ఈబీ క్రిసీ కో. పి.ఎల్.సి కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఇది శ్రీలంకలోని టాటా స్టీల్ గ్లోబల్ వైర్ ఇండియాకు ఏకైక ఏజెంట్ గా, పంపిణీదారుగా కొనసాగుతోంది. లంక ఎస్.ఎస్.ఎల్ సంస్థ భారతీయ మార్కెట్ కు కొత్తేమీ కాదు. ఎన్నో ఏళ్లుగా ఈ మార్కెట్ తో అనుబంధాన్ని కలిగి ఉంది అని వివరించారు.గ్లోబల్ మార్కెట్ లో అందులోనూ మొదటగా భారత్ లో తమ బ్రాండ్ ను అధికారికంగా ప్రారంభించడం పట్ల లంక స్పెషల్ స్టీల్స్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సంతోష్ డిసిల్వా సంతోషం వ్యక్తం చేశారు. పౌల్ట్రీ, జనరల్ ఫెన్సింగ్ మార్కెట్ లో 30 ఏళ్ల అనుభవం ఉన్న సేలం వెల్డ్ మెష్ తమ కంపెనీకి అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ డిసిల్వా (డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లంక స్పెషల్ స్టీల్స్), నటరాజన్ (మేనేజింగ్ డైరెక్టర్ సేలం వెల్డ్ మెష్), ఉదయ్ సింగ్ బయాస్ (ప్రెసిడెంట్ ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్), చక్రధర్ రావు (డైరెక్టర్ ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్ మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్), గేయన్ పతినాయక (సేల్స్ మార్కెటింగ్ హెడ్ లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్) లు పాల్గొన్నారు.

# టకార బస్తీలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మోండా మార్కెట్ టకార బస్తీ లోని అశోక యువజన సంఘం మంగళవారం నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాలను సికింద్రాబాద్ శాసనసభ్యుడు, బీ.ఆర్.ఎస్. ఎం పీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామూహికంగా నిర్వహించే అన్ని మతాల ఉత్సవాలను పరస్పరం ఆనందోత్సవాలతో నిర్వహించుకోవడం జంట నగరాల ప్రత్యేకత అని అన్నారు. నిర్వాహక సంఘం కార్యదర్శి ధరం రాజ్ చౌదరి, బీఆర్ ఎస్ నేత రాజు సాగర్, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహానికి పద్మారావు గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వేసవి సెలవుల కోసం మన కూకట్‌పల్లిలో అతిపెద్ద ఎక్వటన్నల్ ఎగ్జిబిషన్, స్కూబా డైవింగ్...



కూకట్ పల్లి మెట్రో వై జంక్షన్ హుడా ట్రక్ పార్కింగ్ గ్రౌండ్ లో అతి పెద్ద ఫెరానా చాప ముక ద్వారం ఏర్పాటు చేశారు. భారతదేశంలోనే అతి పెద్ద ఎక్వటన్నల్ లో 600ల రకాల చాపలు ఏర్పాటు చేయడం, అంతే కాకుండా మొట్ట మొదటీ సారిగి దేశంలో స్కూబ్ డైవింగ్ ప్రదర్శనను ఇందులో అందుబాటులోకి తెచ్చారు.ఈ స్కూబ డైవింగ్ విదేశాలలో అది కూడా సముద్రంలో జరిగే ఈ విన్యాసం దేశంలో మొదటి సారిగా కూకట్ పల్లి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీన్ని ప్రత్యేకంగా భూమిపై ఈ కళను ప్రదర్శించే విధంగా ప్రత్యేక ఎక్వటన్నల్లు తయారు చేయించారు. స్కూబ్ డైవింగ్లో లో ఆరితేరిన ఆడ, మగ వారు ప్రదర్శనలో పాల్గొని కనువిందు చేయనున్నారు. అంతే కాకుండా ఇందులో అన్ని రాష్ట్రాలకు చెందిన హాండి క్రాఫ్ట్, పర్నిచర్, ఇమిటేషన్ జ్యువెల్లరి, రాజస్థాన్ క్రాఫ్టు, ఫుడ్ కోర్టు, చాట్ బండార్, వంటి 300 స్టాల్స్ ఇందులో ప్రత్యేకత. కుటుంబ సమేతంగా ఆనందించేందుకు ఇటాలియన్ పార్క్ చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు ఇందులో ఆనందించే విధంగా ఏర్పాటు చేసారు.

# భగవద్గీత పఠన ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్తంగా నిర్వహించనున్న భగవద్గీత పఠన ఉచిత శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమయింది. శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి డా. శిరిపురపు అప్పారావు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు వేముల జయరాములు, ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, ఫిలిం సెన్సార్బోర్డు సభ్యులు క్రిష్ణాదిశేషు, శంకర పుస్తకాలయ నిర్వాహకులు మంగపతి, భగవద్గీత బోధకులు గురువు అన్నమరాజు ప్రభాకర్రావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, రవి శర్మలు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవద్గీత అవసరాన్ని, గొప్పతనాన్ని అతిధులు వివరించారు. శంకర పుస్తకాలయ నిర్వాహకులు మంగపతి శిక్షకులకు భగవద్గీత పుస్తకాలను ఉచితంగా అందజేయగా, వనస్థలిపురం భక్త సమాజం తరపున రవి శర్మ దేవాలయ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలుజేశారు. ...

# కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ తరలి వెళ్లిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ గ,సబితా ఇంద్ర రెడ్డి , ప్రకాష్ గౌడ్ ,కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి ,మెతుకు ఆనంద్ ,మహేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శేరి లింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి నామినేషన్ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద పాల్గొన్నారు.

# గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలోని శివపూరి కాలనీ నందు భారస పార్టీ గడప,గడప కార్యక్రమం నిర్వహించారు.దానిలో బాగంగా జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమల సుధీర్ రెడ్డి ఇంటి,ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాళ్లు రంగేశ్వరి,శిల్పరెడ్డి,కవిత,రంజిత్ గౌడ్,శ్రీధర్ గౌడ్,ఉమ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు : మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బాగ్ అమీర్ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమణ పంతులు , ఆకుల లక్ష్మణ్ రావు,శేఖర్, శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 17న శ్రీరామనవమి సందర్భంగా జరిగిన శోభాయాత్ర ముగింపు సభలో గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ చేసిన ప్రసంగం వివాదాస్పదం కావడంతో సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో 18 న కేసు నమోదు జరిగింది. ఆలస్యంగా హనుమాన్ జయంతి శోభాయాత్రకు ముందు ఈ విషయం బయటకు రావడం పోలీసులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. దీనిపై స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి స్పందిస్తూ... తాము జరగబోయే హనుమాన్ జయంతి శోభాయాత్ర దృా ఎష్ట్యా , అల్లర్లు చెలరేగి అవకాశం ఉంటుందని ఈ కేసు వివరాలను బయటకు చెప్పలేదని తెలిపారు. సోషల్ మీడియాలో బహిర్గతం అవడంతో మీడియాకు తెలపాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఐపిసి 188, 290 రెడ్ విత్ 34, సిటీ పోలీస్ యాక్ట్ 21/76 కింద కేసులు నమోదు చేశామని వెల్లడించారు.



ముషీరాబాద్ లో హనుమాన్ జయంతి వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు:ముషీరాబాద్ మేజర్ న్యూస్



వివేక్ నగర్ హనుమాన్ ఆలయం లో ఏమ్మెల్యే ముఠా గోపాల్ యువనేత జయ సింహా పాల్గొని పూజలు నిర్భహించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్



పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థీ పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం కాప్రా డివిజన్ లో సాయిబాబా నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటీంటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశం అన్ని రంగాలలో ఎంతగానో అభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీకాంత్ ,నాయకులు నాగరాజు. సుమన్ ముదిరాజ్,మురళీ,జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేటలో హనుమాన్‌కు ప్రత్యేక పూజలు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: శ్రీ వీర హనుమాన్ వ్యాయాంశాల, బల్కంపేట్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా వ్యాయామశాల నిర్వాహకులు శ్రీ రాజేశ్వర్ ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు, కూతురు నరసింహ, వనం శ్రీనివాస్, కట్టా బలరాం, మోహన్, ముత్యాల సాయినాథ్, పాల్గొన్నారు.

# కేఎల్లార్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ శాంతికోటేష్‌గౌడ్, బల్లి శ్రీను





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్లార్) పుట్టిన రోజును మంగళవారం ఘనంగా నిర్వహించారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, జవహర్‌నగర్ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నివాసానికి తరలివెళ్లారు. వారి వెంట తీసుకెళ్లిన భారీ కేక్‌ను కట్ చేయించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కే ఎల్లార్ మేయర్ శాంతికి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు జేసుదాస్ చక్రవర్తి, ఆకుల ప్రభాకర్‌గౌడ్, శాగంటి వెంకటేష్, సిద్దులుయాదవ్, పి శ్రీనాథ్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

### హెూటల్ తాజ్ కృష్ణలో సూత్ర లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఎప్పుడూ సంస్కృాఎతి, ఫ్యాషన్ మరియు రాజరిక సొబగులతో నిండి ఉండే దక్షిణ భారతదేశంలోని కీలక నగరం హైదరాబాద్ భారతీయ ఫ్యాషన్ సూత్ర లైఫ్స్టైల్ ఎగ్జిబిషన్. 2-రోజుల పాటుహోటల్ తాజ్ కృా ఎష్ణ బంజారాహిల్స్లో మోడల్స్తో బిగ్ బాస్ ఫేమ్ నటి రితిక ప్రారంభించారు ఈవెంట్లో కళాకారులు, స్వతంత్ర డిజైనర్లను ఒకచోట చేర్చే ప్లాట్ఫారమ్ను అభివృాఎద్ధి చేయడం మరియు వస్త్ర, కళ మరియు నిర్మాణ సంపదతో నిండిన నగరంలో మునుపెన్నడూ చేయని ప్రదర్శనను రూపొందించడం కోసం శాశ్వతమైన ముద్ర వేయడానికి సందర్శకులు. సూత్ర ప్రదర్శన జరుగుతుంది సమయం ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుంది. సూత్ర ఎగ్జిబిషన్ ప్రధాన ఆభరణాలు, ఫ్యాషన్ డిజైనర్లు, కళాకారులు మరియు వారి క్రియేషన్లను హైదరాబాద్ ప్రేక్షకులకు అందించడం కోసం దేశం నలుమూలల నుండి 65 డిజైనర్లను మహిళలు, పిల్లలు మరియు పురుషుల కోసం డిజైనర్ దుస్తులు, కొన్ని బెస్పోక్ ఆభరణాలు, చేతితో తయారు చేసిన బూట్లు, డిజైనర్ క్లచ్లు, అందమైన జుట్టు ఉపకరణాలు మరియు గృాఎహాలంకరణను ప్రదర్శిస్తారు. సూత్ర ఎగ్జిబిషన్ అనేది దుస్తులు మరియు ఫ్యాషన్ పరిశ్రమను కలిగి ఉన్న కార్యక్రమం. ఇది రిటైలర్లకు అనేక రకాల సమకాలీన మహిళలు మరియు పురుషుల సామాను కూడా అందిస్తుంది. ఈవెంట్లో అధునాతన మరియు ప్రస్తుత ఫ్యాషన్ ఆలోచనలు మరియు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రేరణ పొందే ఆవిష్కరణలు ఉంటాయి.

# శోభాయాత్ర భక్తులకు అన్నదానం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా హనుమాన్ శోభాయాత్రకు వెళ్లే భక్తులకు చైతన్యపురి మెట్రో స్టేషన్ వద్ద ఆపన్న హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాగత వేదికను చేశారు. అట్టి వేదిక వద్దకు ముఖ్య అతిధులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , బడంగ్ పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి , బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ , జి హెచ్ యం సి మాజీ కో-ఆప్షన్ మెంబర్ మల్లారవు శాలిని విచ్చేసి స్వామివారిని దర్శించుకొని శోభాయాత్రకు వెళ్లే భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉప్పల శివరామ్ గుప్తా , రాము, హరీష్, నాయకులు మంజుల రెడ్డి , పన్యాల జైపాల్ రెడ్డి , గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి , సుజాత తదితరులున్నారు.

# నేటి నుంచి బేతళస్వామి మహాజాతర

- రాష్ట్రంలో తొలి ఆలయం ఇక్కడే.
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు



అల్లాదుర్గం,మేజర్‌న్యూస్: భూత,ప్రేత,పిశాచాలకు అధిపతి అయిన బేతాళుడంటే చాలా మందికి భయం.. కానీ ఆ బేతాళుడికి అక్కడ ఓ ఆలయాన్ని నిర్మించి ప్రతీ ఏటా మహా జాతరను నిర్వహిస్తారు. రాష్ట్రంలోనే తొలి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన అల్లాదుర్గం బేతాళుడి మహాజాతర నేటి (బుధవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇక్కడికి మహరాష్ట్ర, కర్నాటక, రాష్ట్రాలతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి లక్షలాది మంది వస్తారు.

**20 రోజుల పాటు జాతర**

ఈ మహా జాతర పది రోజుల పాటు కొనసాగుతుంది. 24 నుంచి ఉత్సవాలను ప్రారంభిస్తారు. తొలిరోజు పోలేరమ్మదేవతకు భోనాలు, 25న పోచమ్మ దేవతకు భోనాలు, 26న దుర్గమ్మ తల్లి భోనాలు, 27 బేతాళ స్వామికి భోనాలను సమర్పిస్తారు. 28న ఆలయం చుట్టు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎడ్ల బండ్లను ఊరేగింపు ఉంటుంది. 29న అధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు, 30న భాగవత కార్యక్రమాలు, మే1వ తేదిన భక్తుల కోసం వినోద కార్యక్రమాలు, 2వ తేదిన బేతాళుడికి పాచిబండ్ల ఊరేగింపు ఉంటుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాలు పూర్తయినా స్వామిని దర్శించుకునేందుకు మరో పది రోజుల పాటు భక్తుల రద్దీ ఉంటుంది.

**ప్రత్యేక ఏర్పాట్లు.**

ఇక్కడికి వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. బేతాళుడిని దర్శించుకునే భక్తులు ఎక్కడా ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. జాతర గొడవలు, ఇతర ఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అల్లాదుర్గం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేణుక, ఎస్సై ప్రవీణ్ రెడ్డి చెప్పారు.

# అంగరంగ వైభవంగా శివుని కూర్చో జాతర ఉత్సవాలు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలోని శివునికి వచ్చా ఆలయం వద్ద మంగళవారం నిర్వహించిన జాతర ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు ఈ కుస్తీ పోటీలకు పోటీపడేందుకు మలయోధులు మండలాలనే నుంచి కాకుండా వివిధ జిల్లాల నుంచి కూడా మహారాష్ట్ర కర్ణాటక నుంచి కూడా పాల్గొన్న మల్ల యోధులు





ఇందులో విశేషం ఏమనగా కరీంనగర్ జిల్లా నుంచి అమ్మాయిలు ఈ కుస్తీ పోటీలో పాల్గొన్నారు ఇన్ని సంవత్సరాల నుంచి ఈ సంవత్సరంలో చాలా అద్భుతమైన కుస్తీ పోటీలు జరిగాయని వచ్చిన ప్రేక్షకులు అన్నారు ఈ కుస్తీ పోటీలలో కొబ్బరికాయ నుంచి మొదలుకొని ఒకటి మూడు తులాలు వెండి కడియం రెండోది ఐదు తులాల కడియం లాస్ట్ కుస్తీ ఎనమిది తులాల కడియం విజేతలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి సందర్భంగా రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ రామచంద్రపురం మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకోవడం జరిగింది.వారితో స్థానిక గ్రామా పెద్దలు. తదితరులు పాల్గొన్నారు

# దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి రిమాండ్

మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి నీ అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు మంగళ వారం రోజున ఎస్ ఐ పరశురాం తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం అక్బర్ పేట, భూనీపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కొంపల్లి భాను ప్రకాష్ తండ్రి రాములు అనే వ్యక్తి కి తల్లి దండ్రులు లేని కారణంగా నానమ్మ పోషిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు జల్సాలకు పాల్పడకుండరాదని సూచించారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మండలంలోని కొండాపూర్ తండాలో గల హనుమాన్ మందిరం లో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో మత గురువులు సంగ్రామం మహరాజ్ మరియు దేవదాస్ మహరాజ్ ల తో కలిసి పాల్గొని ఆ భగవంతునికి పూజలు చేసి ఆరతి తీసుకొని నారాయణ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ పేట్కార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి ఎంపీటీసీ అశోక్ పాటిల్ ముదిరాజ్ శంకర్ భక్తులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బెల్ట్ షాపు నిర్వాహకుడి పై కేసు నమోదు

మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన బొంగోని రాకేష్ అనే బెల్ట్ షాపు నిర్వాహకుడి పై కేసు నమోదు చేసినట్లు మద్దూర్ ఏఎస్ఐ విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నమ్మదగిన వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు రాకేష్ ఇంట్లో సోదాలు నిర్వహించగా తొమ్మిది బీరు బాటిల్లు లభ్యమైనట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నియమావళి అమల్లో ఉన్నందున గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయనున్నట్లు ఏ ఎస్ ఐ విజయ్ కుమార్ హెచ్చరించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



నారాయణఖేడ్ : నియోజకవర్గంలోని బాచేపల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు భజన కార్యక్రమంతో పాటు జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు యువత తదితరులు పాల్గొన్నారు